1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 27 జూన్ 2023





ఐదున్నర కిలోల మల్టిపుల్ ఫైబ్రాయిడ్స్ తొలగింపు

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరో అరుదైన శస్త్ర చికిత్స

నవ తెలంగాణ-దుబ్బాక

కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళ గర్భసంచి చుట్టూ ఉన్న ఐదున్నర కిలోల మల్టిపుల్ ఫైబ్రాయిడ్స్‌ను దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు సోమవారం శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా మల్యాలకు చెందిన ఉంగరాల భవాని(47) కడుపు నొప్పితో బాధపడుతూ గతవారం దుబ్బాక ఏరియా ఆసుపత్రిలో చేరారు. అన్ని పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమెకు గర్భాశయం చుట్టూ "మల్టిపుల్ ఫైబ్రాయిడ్ యూటీరస్" ఉన్నట్లు నిర్ధారించారు .డా. హేమరాజ్ సింగ్ నేతృత్వంలో ఆరోగ్యశ్రీ ద్వారా సోమవారం నిర్వహించిన శస్త్ర చికిత్సలో సుమారు ఐదున్నర కిలోల బరువు గల "మల్టిపుల్,సర్వైకల్,బ్రాడ్ లిగమెంట్,ఫండల్ ఫైబ్రాయిడ్స్",తో పాటు గర్భసంచిని కూడా విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉందన్నారు. ఈ శస్త్ర చికిత్స సుమారు గంట పాటు జరిగిందన్నారు .ప్రజలు ఎటువంటి చికిత్సకైనా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రావాలని,ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని డా. హేమరాజ్ సింగ్ కోరారు. వైద్యులు డా.రాఘవేందర్,డా.రంజిత్,హెడ్ నర్స్ లలిత,స్టాఫ్ నర్సులు రేణుక, ధన,ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- పాఠ్యపుస్తకాలు, టీచర్లు లేకుండానే విద్యార్థులకు పాఠాలు
- ఇష్టారీత్యా ప్రైవేట్ స్కూల్ ఫీజులు
- సమస్యలు పరిష్కరించకుంటే చలో హైదరాబాద్ నిర్వహిస్తాం
- కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

నవతెలంగాణ - మెదక్, కొండపాక, సంగారెడ్డి

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్ పేర్కొన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ కలెక్టరెట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో విద్యాసంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందిస్తామని గొప్పగా ప్రకటించినప్పటికీ అది ఎక్కడా అమలుకు నోచుకోలేదన్నారు. తెలంగాణ విద్యా దినోత్సవానికి సైతం పాత బట్టలతోనే విద్యార్థులు హాజరయ్యారని, రెండు జతలు యూనిఫామ్ ఇస్తామన్నా ఇప్పటికీ అందించలేదని మండిపడ్డారు. పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు ఇచ్చామని చెప్పినా గ్రామీణ ప్రాంతాల్లో, ఉర్దూ, ఇతర మీడియంల పాఠ్యపుస్తకాలు అందలేవన్నారు. ఇంటర్ కళాశాలలో, కెజిబివిలు, గురుకులాలు ఒక్కపుస్తకం ముద్రించి కళాశాలలకు పంపలేదన్నారు. పాఠ్యపుస్తకాలు లేకుండా పేదలు ఎలా చదువుకోవాలని



ప్రశ్నించారు. 24వేల టీచర్ పోస్టులు, 12 వేల లెక్చరర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, అధ్యాపకులు లేకుండా, పాఠ్యపుస్తకాలు లేకుండా చదువులు విద్యార్థులు చదువులు కొనసాగుతున్నాయని తెలిపారు. గురుకులాలు, హస్టల్స్‌కు నిధులు లేక నాణ్యమైన భోజనం, తాగునీరు, మరుగుదొడ్ల వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. వసతి గృహాల్లో ఫుడ్ పాయిజాన్స్ అవుతున్నా కనీసం స్పందించిన ప్రభుత్వాలు, పాలకులు లేరన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చల విడిగా లక్షలాది రూపాయలు వసూళ్ల చేస్తున్నట్లు ఆరోపించారు. ఇంజనీరింగ్,



మెడికల్ సీట్లకు ఫీజుల రెగ్యులేషన్ ఉందని, కపాఠశాల, ఇంటర్ కళాశాల ఫీజులు నియంత్రణ లేదన్నారు. ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5,177 కోట్లు రూపాయాలు ఫీజులు పెండింగ్ లో ఉన్నాయని, గత ఐదు సంవత్సరాల ఫీజులు విడుదల చేయకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేశారని విమర్శించారు. బిసి వసతిగృహాలకు ఆన్ లైన్ పద్ధతిలో ప్రవేశాలు జరిపే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని, పాత పద్దతిలో ప్రవేశాలు జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలను



ప్రభుత్వం పరిష్కరించకుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. సిద్దిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్, ఆముదాల రంజిత్ రెడ్డి జిల్లా సహాయకార్యదర్శులు నాచారం శేఖర్, చెప్యాల సంతోష్ జిల్లా నాయకులు భాను, కిరణ్, మధు అరవింద్, విక్రమ్, అజయ్ నితిన్, నరేష్ ,రాకేష్, సంజయ్, కనకరాజు, సంగారెడ్డిలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రర్ మహేష్, నల్లవల్లి రమేష్, సహాయ కార్యదర్శిలు రజినీకాంత్, సాక్షి, వాణి, రవికుమార్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనం అమలు చేయాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

నవ తెలంగాణ కొండపాక

'మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 మార్చి 15న ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రకటించి జీవో విడుదల చేశారు. నేటికీ వేతనాల జీవో అమలు కావడం లేదు. వెంటనే అమలు చేయాలి' అని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఉపాధ్యక్షురాలు, సంఘం గౌరవ అధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఏవో రహమాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 8 విడుదల చేసినప్పటికీ నిర్దిష్టంగా ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టత లేదన్నారు. 2022 మార్చి అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఏరియర్స్‌తో సహా కార్మికులకు చెల్లించాలన్నారు. కొత్త మెనూకు బడ్జెట్ పెంచాలన్నారు. పెండింగ్ బిల్లు తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోడిగుడ్లకు



అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపు తక్కువని, అవీ నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోజు మూడు కోడి గుడ్లు పెట్టలే దన్న సాకుతో కార్మికులను వేధిస్తూ తొలగిస్తున్నారని, మరోపక్క గుడ్లు పెట్టడానికి అంగీకరించని స్వచ్ఛంద సంస్థపై ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. అక్షయపాత్రకు ఇవ్వాలనే నిర్ణయం అమలు అయితే కార్మికులందరూ రోడ్డున పడతారని, తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వమే పాఠశాలలకు గుడ్లను అదనంగా బడ్జెట్‌ను కేటాయించి సరఫరా చేయాలని కోరారు. జూన్ 20 నుండి కొత్త మెనూ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఇప్పుడు మేనూకే కేటాయించిన బడ్జెట్ సరిపోడం లేదు పైగా కొత్త కిచిడి మిక్స్ డ్ వెజిటేబుల్ కర్రీ వెజిటేబుల్ బిర్యానీ వారానికి కోడిగుడ్లు పెట్టాలని నిర్ణయించింది. అందుకు బడ్జెట్ కేటాయించకుండా కొత్త మేనూ పెట్టడం సాధ్యం కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం కొత్త మేనూకి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు శశిరేఖ, కనకలక్ష్మీ, యమున, లలిత, రేణుక, నాగలక్ష్మి, పద్మ, రేణుక, భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములు గుంజుకొని రియల్ ఎస్టేట్ దందానా..?

- హెచ్ఎండిఏ లేఅవుట్ పేరుతో దళితుల భూముల్లో రియల్ ఎస్టేట్ దందా ఆపాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్
- సదాశివపేట దళితులు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట దళితుల భూములు గుంజుకోవద్దని హెచ్ఎండిఏ లేఅవుట్ పేరుతో చేస్తున్న రియల్ ఎస్టేట్ దందాను ఆపాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సదాశివపేట దళితులు మా భూములను రియల్ ఎస్టేట్ దందాకు



ఇవ్వమని కులవ్యవక్ష వ్యతిరేక పోరాడు సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ నగేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణ శివారులోని సర్వే నంబర్ 165లో గల 114.21 ఎకరాల భూమిలో గత 50 సంవత్సరాలుగా 200 మంది దళిత కుటుంబాలు వ్యవసాయం చేసుకొని బతుకుతున్నారని తెలిపారు. కొందరికి పట్టాపాస్ పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. ఇంకొంతమందికి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, రికార్డులలో పేర్లు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో నిరుపేద దళితులకు పట్టా పాస్ పుస్తకాలు రాలేదన్నారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు రైతు బీమా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములు హైదరాబాద్-బాంబే నేషనల్ హైవేకు ఆనుకొని ఉండడంతో భూముల విలువ ఎకరాకు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ఉందని తెలిపారు. మొత్తం భూముల విలువ రూ.350 కోట్లకుపైగా ఉంటుందని అన్నారు. హెచ్ఎండిఏ లేఅవుట్ పేరుతో రియల్ ఎస్టేట్ దందా వెంటనే ఆపాలని, దళితుల భూముల జోలికి రావొద్దని అన్నారు. లేని పక్షంలో దళితుల పక్షాన పోరాటం తీవ్రత చేస్తామని హెచ్చరించారు. దళితుల భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. భూములను కాపాడుకోవడానికి దళితులం తా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా సహా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా సభ్యులు మోహన్ దాస్, సదాశివపేట దళిత రైతులు సిద్దాపురం శంకరయ్య,చుక్కల మానేయ, కార్రె సుధాకర్, సంజీవులు, సునందరావు, అనూప్ కుమార్, ప్రేమ్ సాగర్, ఎల్లేశ్, బెంజిమెన్, బేగరి భాస్కర్, మైపాల్, జేమ్స్, వినోద్, సోమయ్య నవాజ్, మైపాల్, కమలమ్మ, లలిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సదాశివపేట



ఏకకాలంలో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం మెలిగిరిపేట గ్రామంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరే రుణమాఫీ అమలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వానాకాలం సీజన్ ప్రారంభమై రుణాలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు సంఘం నాయకులు యాదవరెడ్డి, అశోక్, జగన్ పాల్గొన్నారు.

రోడ్డును కబ్జా చేసిన నికోమాక్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి



జిన్నారం మండలంలోని బొల్లారం పారిశ్రామిక వాడలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పార్కింగ్‌గా వాడుతున్న నికోమాక్ పరిశ్రమ యజమానంపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్ అనురాధకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి నికోమాక్ పరిశ్రమ ప్రభుత్వ రోడ్డును అక్రమంగా పార్కింగ్‌గా వాడుతోందన్నారు. అక్రమంగా రోడ్డుపై పార్కింగ్ చేయడమే కాకుండా కార్మికులు ఇతర పరిశ్రమలకు వెళ్లే వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఆ రోడ్డు వెంబడి ఇతరులు పోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డుపై ఎందుకు పార్కింగ్ చేస్తున్నారని ప్రశ్నిస్తే ఇష్టానుసారంగా మాట్లాడడం, బెదిరిస్తున్నాని తెలిపారు. పరిశ్రమపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శంకర్, రాములు, దత్తు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు పటాన్‌చెరులో అపూర్వ స్వాగతం

నవతెలంగాణ-పటాన్‌చెరు



మహారాష్ట్ర పర్యటనకు బయల్దేరిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాలతో పటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కెసిఆర్ కాన్వాయ్ పై పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే.. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. సీఎం కేసీఆర్‌తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్‌ను.. బీఆర్ఎస్‌గా మార్చారన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ కొండపాక

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జీదారులు అదనపు కలెక్టర్‌కు దరఖాస్తు పెట్టుకున్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 50 దరఖాస్తులు వచ్చాయి. అనంతరం జిల్లా జిల్లా సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జూన్ 26 తేదిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ లక్ష్మీ కిరణ్, ఏఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని డీఆర్వో నగేశ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఆర్.ఓ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణికి 124 ఫిర్యాదులు అందాయని





తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ టీచర్స్‌కు బీఎల్ఓ డ్యూటీ వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డీఆర్ఓ, ఐసీడీఎస్ పీడీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు బీఎల్ఓ డ్యూటీలు, సర్వేలు చేస్తూ సమావేశాలకు హాజరవుతున్నారని అన్నారు. అంగన్వాడీ సెంటర్ నడుపుతూనే బీఎల్ఓ డ్యూటీ చేయాలని ఐసిడిఎస్ అధికారులు అంటున్నారని, రెండు ఎలా సాధ్యమని అన్నారు. బీఎల్ఓ సమావేశాలకు హాజరుకావాలని రెవెన్యూ అధికారులు ఆదేశిస్తే మీటింగ్‌లకు వెళ్తే సెంటర్ వదిలి బీఎల్ఓ డ్యూటీ ఏంటని ఐసిడిఎస్ అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు. బీఎల్ఓ సమావేశాలకు రాకుంటే మెమోలు ఇచ్చి సస్పెండ్ చేస్తామని రెవెన్యూ అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు. ఇలాంటి సమయంలో మానసికంగా అంగన్వాడీ ఉద్యోగులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని, అందుకే బీఎల్ఓ సమావేశమున్న రోజు అంగన్వాడీ సెంటర్‌కు వెళ్లకుండా మినహాయింపు ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ సమయంలో సెంటర్‌లోనే ఉండాలని తర్వాత బీఎల్ఓ డ్యూటీ సాయంత్రం 4 గంటల తర్వాత



చేయాలని ఐసిడిఎస్ అధికారులు అంటున్నారని, డ్యూటీ సమయం అయిపోయిన తర్వాత పిల్లలు కుటుంబం వదిలేసి బీఎల్ ఓ డ్యూటీలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అందుకే అంగన్వాడీ టీచర్స్‌కు బీఎల్ఓ పనులు అప్పచెప్పవద్దని, బీఎల్ఓ చేయవలసి వస్తే సమావేశం రోజు సెంటర్‌కు వెళ్లకుండా మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమస్య పరిష్కారం కోసం ఆలోచిస్తామని డిఆర్ఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి యూనియన్ అధ్యక్షురాలు శశికళ నాయకులు ఏసు మని, రాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఎరువులు విత్తనాల కొరత లేకుండా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని అదనపు కలెక్టర్ వీరారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వ్యవసాయ, పంచాయితీ, అటవీ, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు ఏఈవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభ మైనందున జిల్లాలో ఎరువులు విత్తనాలకు ఎలాంటి కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సంవత్సరం హరితహారం జిల్లా లక్ష్యం 50 లక్షల మొక్కలు పెట్టాలని, వర్షాలు ప్రారంభమైనందున గుర్తించిన లోకేషన్స్ లో ఫిట్టింగ్ పూర్తి చేసి మొక్కలు పెట్టాలన్నారు. డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, వ్యవసాయ



శాఖ జేడి నరసింహారావు, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్‌ను చిత్తు చేస్తున్న మత్తు

నవతెలంగాణ - మెదక్: మత్తుపదార్థాలు యువత బంగారు భవిష్యత్‌ను చిత్తు చేస్తున్నాయని, మాదక ద్రవ్యాలను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమ అధికా రి బ్రహ్మాజీ, మెదక్ డీఎస్పీ సైదులు అన్నారు. సోమవారం జిల్లా మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ రాందాస్ చౌరస్తా నుంచి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వరకు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నవీన్, డిఐఈఓ సత్యనారాయణ, విజన్ ఎన్జీవో అపర్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్, ఈవో పద్మలత పాల్గొన్నారు.

పాఠశాలలో పుస్తక పఠనం

నవ తెలంగాణ -గజ్వేల్ : ప్రజ్ఞాపూర్ ప్రాథమిక పాఠశాలలో పుస్తక పఠన ఉత్సవాన్ని కార్యక్రమాన్ని సోమవారం ప్రధానోపాధ్యాయులు మదనాల శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు కథల పుస్తకాలను, సరళ పదాలు, సంయుక్తాక్షర పదాలు చదివించినట్లు చెప్పారు. దీంతో పిల్లల పఠనాసక్తి పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రేమలత వెంకటమ్మ బాలస్వామి లైబ్రరీ కోఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారి వైఖరి సరి కాదు

నవతెలంగాణ వర్గల్: జిల్లా విద్యధికారి పాఠశాల పని వేళలో తనిఖీలకు ఉపాధ్యాయ సంఘాల నేతలను వెంట తిప్పుకోవడంపై టిపిటీఫ్ వర్గల్ మండల అధ్యక్ష కార్యదర్శులు పర్వతం నర్సయ్య, పిల్లి రాములు జిల్లా విద్యాధికారి వైఖరిని ఖండించారు. ఉపాధ్యాయులను పాఠశాల పని వేళలో బోధన వదిలేసి తన వెంట రమ్మని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్‌కు, విద్యా శాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

పరిశ్రమల వద్ద వ్యర్థాలను కాలిస్తే చర్యలు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్): ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా పరిశ్రమ వ్యర్థాలను కాలిస్తే చర్యలు తప్పవని ఎంపీవో లక్ష్మినర్సింలు హెచ్చరించారు. మనోహరాబాద్ మండలం పారిశ్రామిక ప్రాంతం కాళ్ళకల్‌లోని 2స్టార్ పరిశ్రమ వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను పరిశ్రమ బయట కాలుస్తున్నట్టు వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలతో పరిశ్రమ యజమానికి రూ.5,500 జరిమానా విధించారు. గ్రామ కార్యదర్శి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

గోదాం అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్): గ్రామ పంచాయతీ, హెచ్ఎండీఏ నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా గోదాంలను నిర్మిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాళ్లకల్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్‌గౌడ్ పంచాయతీ కార్యదర్శి శంకర్‌గౌడ్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. మేజర్ గ్రామపంచాయతీ కాళ్లకల్ శివారులో గల 85, 26, 35 సర్వే నంబర్‌లలో స్వర్ణముఖి వెంచర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.


ఉచిత బస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్): ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ సూచించారు. సోమవారం ఎంపీపీ కార్యాలయం వద్ద మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్‌రావ్ ఆధ్వర్యంలో ఉచిత బస్‌పాస్ మొబైల్ క్యాంపు నిర్వహించారు. ఎంపీపీ వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రామారావ్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు పూల అర్జున్ పాల్గొన్నారు.

లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-జగదేవపూర్: సంవత్సరం క్రితం 4 డీడీలకు 28 వేల రూపాయలు రైతులనుంచి తీసుకొని ఇప్పటి వరకు డీడీ కట్టక తిరిగి రైతులకు రూపాయలు ఎవ్వక ఇబ్బందులకు గురిచేస్తున్న లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జగదేవపూర్ మండల మండల విద్యుత్ అధికారికి కి సోమవారం వినతి పత్రం అందజేశారు. మల్లేశంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని జగదేవపూర్ మండల ఏఈ రాజేంద్రప్రసాద్ రైతులకు హామీ ఇచ్చారు.

2
నవతెలంగాణ
సంగారెడ్డి
మంగళవారం 27 జూన్ 2023



ప్రపంచ మానవ హక్కుల సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నవోదయ సిద్ధు

నవతెలంగాణ-జహీరాబాద్



ప్రపంచ మానవ హక్కుల సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నవోదయ సిద్ధును నియమించినట్టు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ లయన్ శంకర్ తెలిపారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ అధ్యాపకులైన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం చికుర్తీ వాస్తవ్యులు నవోదయ సిద్ధుకు ముంబాయిలో గల తమ సంస్థ ప్రధాన కార్యాలయంలో నియామక పత్రం అందచేసినట్లు శంకర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతీ పౌరునికి మానవ హక్కులు ఉంటాయన్నారు. గురుతరమైన బాధ్యతలతో నైతిక విలువలు పాటిస్తు, మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేసా నన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.దిలీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్, రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్, హైదరాబాద్ సిటీ ఉపాధ్యక్షులు యేసు, రూరల్ ఉపాధ్యక్షులు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-కంగ్టి



మండలకేంద్రమైన కంగ్టి సుభాస్ చంద్రబోస్ చౌరస్తా నుంచి ఎస్సీ కాలనీ గుండా పిట్లం వెళ్లే ప్రధాన రహదారిని బీటి లేదా డాంబర్‌తో వేయించాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్, ఎల్‌పీహెచ్‌ఎస్ నాయకులు దాస్, ప్రకాశ్ రాథోడ్ మాట్లాడుతూ.. ఇది మట్టి రోడ్డు కావడంతో.. ఎండాకాలంలో ఇసుక లారీలు తిరగడంవల్ల కొంతమంది డస్ట్ అలర్జీకి గురవుతున్నారన్నారు. అంతేకాకుండా చినుకు పడితే చాలు బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాబట్టి ఈ రోడ్డును బీటీ లేదా డాంబర్‌తో వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ.. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-రాయికోడ్



పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటున్నదని స్థానిక జెడ్పీటీసీ మల్లికార్జున పటేల్, ఎంపీపీ మమతా అశోక్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో సోమవారం పలువురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చొరవతో మంజూరైన రూ.1,45,500 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బసవరాజ్ పటేల్, ఆత్మ కమిటీ చైర్మెన్ విట్టల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వరం వైస్ చైర్మెన్ తుకారం, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బసవరాజ్, నారాయణ, యువ నాయకులు నాగు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరలో నీలం మధు ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామం సమీపంలోని స్థానిక చెరువు వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్.. మత్స్య శాఖ సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. గంగమ్మ తల్లి చల్లని చూపులతో నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరారు. సీఎం కేసీఆర్ మళ్లీ అధికారాన్ని సాధించాలని గంగ మ్మ తల్లిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్య క్షులు రాజు మత్స్య శాఖ అధ్యక్షులు మహేష్ స్థానిక నాయకులు సాయి, శంకర య్య శ్రీశైలం బాలేష్, లక్ష్మణ్, ఎస్ఎన్ఆర్ యువసేన సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



యువత స్వశక్తితో స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకోవడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ వద్ద స్థానిక యువకుడు కుమార్ ఏర్పాటుచేసిన 'వైష్ణవి ఫుడ్ కోర్ట్'ను ముఖ్య అతిథిగా హాజరై చంద్రారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వయం ఉపాధి అవకాశాల వైపు యువత ముందుకెళ్లడం ఎంతో అభినందనీయమన్నారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, చంద్రయ్య, స్థానిక రాజ్ గోపాల్, చక్రపాణి, నరసింహ రాజు, యేసు, నాగరాజు, విశ్వా, పాస్టర్లు శంకర్, జో బాబు, జోసెఫ్, అబ్రహం, డేవిడ్ , నిర్వాహకుడు కుమార్, గాంధీనగర్ వాసులు పాల్గొన్నారు.

'బీసీ కుల వృత్తి' సాయం కోసం అసలైన అర్హులనే గుర్తించాం



నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ చేతి వృత్తుల కుటుంబాలకు లక్ష రూపాయల సాయం కోసం మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో అసలైన అర్హులనే గుర్తించామని ఎంపీడీఓ చంద్రశేఖర్ అన్నారు. ఈ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీసీ చేతివృత్తుల కుటుంబాలకు లక్ష రూపాయల సంక్షేమ పథకం నిర్వీర్యం కాకుండా లబ్దిదారుల కుటుంబాల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించి.. అర్హులనే గుర్తిస్తున్నామన్నారు.

నల్లూరు-కిష్టయ్యపల్లి రోడ్డును పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని నల్లూరు నుంచి కిష్టయ్యపల్లి వరకు ఇటీవలే రహదారి పనులు జరిగిన నేపథ్యంలో.. బీటీరోడ్డు నాణ్యతా అంశాలపై జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ బృందం సోమవారం ప్రత్యేకంగా పరిశీలించింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. నాణ్యతా పరమైన ప్రమాణాలు పాటించకుండా నాసింకంగా రహదారి నిర్మాణ చేపట్టడం వల్ల రహదారి ధ్వంసం కావడం లాంటివి చోటు చేసుకుంటున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటీ రోడ్డుకు రోడ్డు అంచుల వెంబడి పగుళ్లుఏర్పడటం ఏంటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, ఆర్అ ండ్‌బి అధికారుల ఉదాసీన వైఖరి కారణం కాదా అని అస హనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్లు స్పందించి వెంటనే రహదారి మరమ్మతులు పూర్తిచేసి వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు పల వురు స్థానికులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు కౌశిక్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి



నవతెలంగాణ-జోగిపేట

ముదిరాజులపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశాడని.. ముదిరాజులకు భేషరతుగా కౌశిక్‌రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని కంసానిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వని సంగమేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి, దహనం చేశారు. అనంతరం సంఘ నాయకులు మాట్లా డుతూ.. దురహం కారంతో ముది రాజ్ కులాన్ని కించపరిచే విధంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడడని.. వెం టనే అతడిని ఎమ్మెల్సీ పదవి నుండి తొలిగించాలన్నారు. తన మాటలను ఉపసంహరిం చుకోకుంటే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సం ఘం మాజీ అధ్యక్షుడు మొరబో యిన క్రిష్ణ, గోవర్ధన్, రమేశ్, ప్రవీణ్, అంజనేయు లు, మొగులయ్య, మచ్చేందర్, మహేష్, మాణయ్య, శంకరయ్య, పోచయ్య, నర్సింలు, బైరాంలు, యాదయ్య, ప్రభు, చంద్రయ్య, సుధాకర్, దత్తు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

అర్హులందరికి దళితబంధు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీయస్) జిల్లా అధ్యక్షులు అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీయస్) ముఖ్య కార్యకర్తల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు కోసం నియోజకవర్గానికి 100మంది లబ్దిదా రులను ఎంపిక చేసి ఇచ్చిందని.. ప్రస్తుతం 2వ విడతగా దళితబంధు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాందున పటాన్‌చెరు నియోజకవర్గంలో అర్హులైన పేద దళితులను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలఅన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్, నాయకులుసంజీవ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌జీఆర్ఈఏ ఆధ్వర్యంలో వినతిపత్రాలు

నవతెలంగాణ-రామచంద్రాపురం, జహీరాబాద్, జోగిపేట, పుల్కల్


రామచంద్రాపురం


జహీరాబాద్


జోగిపేట


పుల్కల్

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం(టీఎస్‌జీఆర్‌ఈఏ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం ఎమ్మెల్యే, తహసీల్దార్ కార్యాలయాల్లో ఆ సంఘం నాయకులు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా రామచంద్రాపురంలో అధ్యక్షులు శంకరం గౌడ్, ప్రధాన కార్య దర్శి రాములు, జహీరాబాద్‌లో సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, జోగిపేటలో సంఘం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, పుల్కల్‌లో సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు తమ మూలవేతనం నుంచి 1 శాతం తీసుకుని ఈహెచ్ఎస్ అమలు చేయాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు పరచాలని, పెన్షనర్ల నుంచి కమ్యుటేషన్ ద్వారా పొందిన మొత్తం 15 ఏండ్ల వరకు మినహాయించబడుతుందని.. ఆ రికవరీ కాలాన్ని 12 ఏండ్లకు తగ్గించాలన్నారు. అంతేకాకుండా 2వ పీఆర్సీని నియమించి - ఐఆర్ చెల్లించుట, పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలు చెల్లించాలని, నెలల తరబడి ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో వున్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రతీ నెల మొదటి తేదిన పెన్షన్లు చెల్లించుట, 398 కింద నియమకాలు జరిగిన స్పెషల్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంటు ఇచ్చుట, టీఎస్ జీఆర్ ఈఏకి ప్రభుత్వ గుర్తింపు ఇచ్చుట, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కనిష్ఠ పెన్షన్‌ను రూ.30,000లుగా నిర్ణయించాలనే డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. పెన్షనర్ల సంఘంతో ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆ సంఘం నాయకులు నాగభూషణం, శంకర్, మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, బసవరాజ్, జహీరాబాద్ సంఘం ఉపాధ్యక్షులు ఆజీం, జి.చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.చంద్రశేఖర్, ఎ.బాగారెడ్డి, మహమ్మద్ యాకూబ్ అలి, పబ్లిసిటీ ఆర్గనై జింగ్ సెక్రటరీ మహబూబ్ గౌరీ, జిల్లా కౌన్సిలర్ ఎస్.నర్సిములు, సభ్యులు సయ్యద్ వికార్ హై మద్, మహ మ్మద్ ఇబ్రహీం, శివాజీ, జి.సత్యనందం, రాచయ్య, మహ మ్మద్ మోహిజ్, మహమ్మద్ వాహిద్, అబ్దుల్ ఖాదర్, అంజ య్య కుమ్మరి, నర్సింలు మాచర్ల, రాజేశ్వర్, రామ్‌రెడ్డి, మల్ల య్య, ఈశ్వరయ్య, రత్నాబాయి, జోగిపేట ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్, ట్రెజరర్ శంకరప్ప, వైస్ ప్రసిడెంట్ రాధా కృష్ణ గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీ వీరేశం, సభ్యులు పాండు రంగం, నర్సిములు, సదశివ గౌడ్, బిక్షపతి, యాదగిరి, మల్ల య్య రాములు, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



తల్లిని మించిన దైవం లేదు

నవతెలంగాణ-సదాశివపేట

'తల్లిని మించిన దైవం లేదు' అని ఆర్యవైశ్య మహిళ భాగం జిల్లా అధ్యక్షురాలు పురం రజనీ కృపాకర్‌లు అన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో అమ్మకు గౌరవాన్ని పెంచేందుకు చంటి పిల్లలకు తల్లి పాలిచ్చే గదిని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాడిశెట్టి ప్రకాశం, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్, శ్రేయాన్ స్వనయా సౌజన్యంతో ఏర్పాటు చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ గార్లపాటి సంతోష్ కుమార్, అప్పారావు, భాస్కర్, శ్రీధర్‌లు ముఖ్య అతిథిగా హాజరై సోమవారం తల్లి పాలిచ్చే గదిని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సృష్టిలో తల్లి పాత్ర గొప్పదని తల్లిని మించిన దైవం లేదన్నారు. ప్రతి ఒక్కరు తల్లిని గౌరవించాలన్నారు. రానున్న రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బుగ్గారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాండురంగం, మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్, పెద్దలు తాటికొండ రాజయ్య, కోడూరి అంజయ్య, భరత్, కిషన్, వినోద్, కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ'

- క్యాప్రికాట్ టెక్నాలజీస్ ప్రొడక్ట్ మేనేజర్ ప్రేమకుమార్

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే నిరంతర అభ్యాసం అవశ్యమని, అప్పుడే కొత్త నైపుణ్యాలు, జ్ఞానం అలవడతాయని క్యాప్రికాట్ టెక్నాలజీస్ ప్రొడక్ట్ మేనేజర్ ప్రేమకుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'మెషిన్ లెర్నింగ్ - ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఇందులో ప్రధాన వక్తగా పాల్గొంటున్న ఆయన మాట్లాడుతూ. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఆరు నెలల్లో మారిపోతోందని, కొన్నిసార్లు పూర్తిగా కొత్తదనం సంతరించుకు ంటోందన్నారు. తాను బీటెక్ పట్టాని ఇంజనీరింగ్ లేదా విద్యా ప్రారంభంగానే భావించానని, ఎందుకంటే, ఐదేళ్లకోసారి కొత్త సాంకేతిక వస్తోందని, దానిని ఆది నుంచి నేర్చుకోకపోతే విద్యార్థుల ముందు నిలబడడం కష్టమవుతుందన్నారు. చాలామంది విద్యార్థులు సాంకేతికతతో ప్రేరేపితులవున్నారని, అయితే దానిని ఎలా ఎదుర్కోవాలో ఎవరికీ తెలియదన్నారు. కొత్త పరిజ్ఞానాన్ని విద్యా ర్థులకు బోధించే ముందు, అధ్యాపకులంతా దాని ప్రాథమిక పరిజ్ఞానాన్ని పూర్తిగా అలవరచుకోవాలని, అప్పుడే సరైన బోధన, ప్రాజెక్టు లను చేపట్టగలమని ఉద్బోధించారు. రోబోటిక్ పరిజ్ఞానంతో రూపొందిం చిన టిక్-టాక్-టో గేమ్‌ను మంగళవారం సదస్యుల ముందు ప్రదర్శిస్తారని ప్రేమ్ హామీ ఇచ్చారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య మాట్లాడుతూ.. ఈ మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని నూతన జ్ఞానాన్ని పొందాలని, కొత్త నై పుణ్యాలను అలవరచుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమ లక్ష్యాలను ఈఈ సీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి వివరించగా, కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ కె. మంజునాథాచారి వందన సమర్పణతో ప్రారంభోత్సవం ముగిసింది. ఈ ఎఫ్‌డీపీ బుధవారం వరకు కొనసాగనుంది.

గ్రామాలభివృద్ధికి జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ తోడ్పాటు

నవతెలంగాణ-జిన్నారం



ప్రభుత్వం అందించే నిధులతో పాటు, జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఖాజిపల్లి గ్రామంలో జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ.50 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు ప్రతీ గ్రామంలో పల్లె ప్రగతి ద్వారా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వా ములను చేస్తున్నామన్నారు. సీసీరోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు నిర్మిస్తూ, ఇంటింటికి రక్షిత మంచినీరు అందించడంతో పాటు నర్సరీలు, అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా పచ్చదనం పెంపొందిస్తున్నామన్నారు. జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు వివిధ పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు. పటాన్చెరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రూ.15 లక్షల నిధులను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గద్దె నరసింహ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి చుట్టూ ఫ్లెక్సీల ఏర్పాటుకు పోటీ



నవతెలంగాణ-జహీరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం రోడ్డు మార్గం గుండా మహారాష్ట్రకు వెళ్తున్నారనే సమాచారంతో పార్టీ నాయకులు, ఆశావాహులు ఫ్లెక్సీల ఏర్పాటుకు పోటీపడ్డారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు జాతీయ రహదారికిరువైపులా పెద్ద పెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ముఖ్య మంత్రిని ఆకర్షించేందుకు ప్రయత్నం చేశారు. అయితే రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని పలుచోట్ల పోలీసులు కొన్ని ఫ్లెక్సీలను తొలగించారు. ఫ్లెక్సీలతోపాటు నాయకులు తమ వర్గం వారితో గుంపులుగా రోడ్డు ఇరువై పులా నిలుబడి ముఖ్య మంత్రి కేసీఆర్‌కు జిందాబాద్ అంట ూ నినాదాలు చేశారు. కటౌట్లతోపాటు గులాబీ పూల వర్షాన్ని కురిపించారు.

అడుగడుగునా స్వాగత తోరణాలు..

మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, మహిపాల్‌రెడ్డి, క్రాంతికిరణ్, ఎమ్మెల్సీ భూపాల్ రెడిల్లు ప్రగతి భవన్‌కు వెళ్లి అక్కడి నుంచే కాన్వాయ్‌లో వెళ్లారు. మహారాష్ట్రలో కూడా అక్కడి నాయ కులు భారీసంఖ్యలో తోరణాలు కటౌట్లు కట్టి స్వాగతం పలికారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

- యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సమస్య పరిష్కరించని యెడల వచ్చేనెల 6 నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌లు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులు ఉదయం నుంచి సాయంత్రం దాకా పనిచేసినా.. కనీస వేతనాలు దిక్కు లేవన్నారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా వారికి రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్లకు పదోన్నతులు కల్పించాల న్నారు. సభ్యులు, నూనెలు, బెల్లం రెగ్యులర్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా రూ.9500కు పెంచినా.. ఆ వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే జులై 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె తప్పదని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య సహాయ కార్యదర్శి యాదగిరి ఏఐటీయూసీ నాయకులు వెంకట రాజ్యం, కార్మికులు షబ్బీర్, వెంకటయ్య, శంకర్, నర్సింలు, రాములు, లక్ష్మి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల విద్యాధికారి బండి కృష్ణ విధులకు ఆటంకం కలిగించి, అమర్యాదగా ప్రవర్తించిన జోగిపేట ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం వెంటనే క్షమాపణలు చెప్పాలని పీఆర్‌టీయూ అందోల్ మండల అధ్యక్షుడు ఎస్.నరోత్తం, ప్రధానకార్యదర్శి రాజమల్లు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారుల అనుమతి లేకుండా పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్న విషయం పరిశీలి ంచాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు పాఠశాల ను తనిఖీ చేయడానికి వెళ్ళిన ఎంఈఓ బండి క్రిష్ణ.. పుస్తకా ల విక్రయ గదిని తెరువాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరగా పాఠశాల కరస్పాండెంట్ వేణు పుస్తకాల గది తెరచు టకు నిరాకరించి మండల విద్యాధికారి విధులను ఆటంకపరచడమే కాకుండా అమర్యాదగా ప్రవర్తించారన్నారు. పాఠశాల యాజమాన్య తీరును ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యాధికారి పట్ల అనుచితంగా ప్రవర్తించిన పాఠశాల యాజ మాన్యం వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ జిల్లా విద్యాధికారికి ఫిర్యా దు చేయనున్నామన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి పట్ల పాఠశాల యజమానం ప్రవర్తించిన తీరు సరికాదన్నారు.

ఆన్‌లైన్‌లో పేర్లు రాని పట్టాదారులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ధరణీ ఆన్‌లైన్‌లో పేర్లు రాని పట్టాదారులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయంలో కమిషనర్‌కి సంగారెడ్డి జిల్లా రైతులు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం. నరసింహులు మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కంటే ముందు పేదల చేతుల్లో ఉన్న భూములు.. ధరణి పోర్టల్ తర్వాత ఆన్‌లైన్‌లో మిస్ అయినట్టు తెలిపారు. గత ఐదేండ్లుగా పేద రైతులు, రెవెన్యూ యంత్రాంగం చుట్టూ, జిల్లా కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ.. సీసీఎల్ఏ కమిషనర్‌కి వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య రైతులు రత్నయ్య, లక్ష్మయ్య, కంది మండల రైతులు పాపయ్య, సదాశివపేట మండలం రైతులు రత్నయ్య పాల్గొన్నారు.

సీఎంకి ఘన స్వాగతం

నవతెలంగాణ-మునిపల్లి



మహారాష్ట్ర పర్యటనలో భాగంగా సోమవారం 65వ జాతీయ రహదారి గుండా మునిపల్లిలోని బుదేరా, కంకోల్, మొద్దుంపల్లి, లింగంపల్లి గ్రామాల మీదుగా భారీ కాన్వాయ్‌తో సీఎం కేసీఆర్ మహారాష్ట్రకు వెళ్లారు. దీంతో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సీఎంకు ఘన స్వాగతం పలికారు. దీంతో జాతీయ రహదారి మొత్తం గులాబీమయమైంది. కాన్వాయ్‌లో నుంచే సీఎం కేసీఆర్ అందరికీ వందనాలు తెలిపారు.

బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-న్యాల్‌కల్

మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని రేజింతల్ గ్రామంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సుధీర్ కుమార్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారంలో పార్టీ మండలాధ్యక్షుడు ఏక్‌నాథ్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుచారి, మల్లేష్, ఓంకార్, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, నర్సింలు ఉన్నారు.

జిన్నారం : మండలంలోని ఊట్ల గ్రామంలో బీజేపీ మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దేల్లి రవీందర్, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా నాయకులు సహదేవ్, దళిత మోర్చ జిన్నారం మండల అధ్యక్షులు అన్నారం సాయికుమార్, జిన్నారం మండల బిజెపి నాయకులు మున్ని నరసింహ, ఊట్ల గ్రామ బూత్ అధ్యక్షులు రామకృష్ణ, జిన్నారం మండల కోశాధికారి వీరేశం చారి, బీజేవైఎం నాయకులు ప్రదీప్ యాదవ్, చిన్న, లక్ష్మణ్ స్థానిక పాల్గొన్నారు.

మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా జిన్నారం గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 36, 37, 38ల్లో తొమ్మిదేళ్ల పరిపాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బీజేపీ శ్రేణులు ఇంటింటికి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కే నర్సింగరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి ,దోమడుగు రమేష్, జగన్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, మహేష్ ,ఎల్లేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సంతోష్ యాదవ్, రాజు, అశోక్ ,బిక్షపతి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను దొంగలించిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-సంగారెడ్డి

వరుసగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని సంగారెడ్డి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. సంగారెడ్డి పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్ని రోజుల నుంచి సంగారెడ్డిలో బైక్‌లు వరుసగా చోరీలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలో పోలీసులు వాహన తనఖీలు చేస్తుండగా శంకర్‌పల్లికి చెందిన వడ్డే నవీన్ అనే యువకుడు అనుమానాస్పదంగా పోలీసులకు కనిపించాడు. దీంతో అతడిని విచారించగా.. తాను మూడు బైక్‌లు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. ఆ బైక్‌లను పోలీసులు స్వాధీన పర్చుకుని.. నిందితుడిని జడ్జి ముం దు హాజరు పర్చగా.. జడ్జి రిమాండ్ విధించారు. ఈ కేసుని ఛేదించ డంలో కృషి చేసిన ఎస్సై కోటేశ్వర రావు, పీసీలు అన్వర్, శేఖర్‌లని ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి అభినందించారు.

నవతెలంగాణ 3
మెదక్
మంగళవారం 27 జూన్ 2023

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

దళిత జర్నలిస్టులకు దళితబంధు ప్రకటించడాన్ని హర్షిస్తూ సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ చిత్రపటాలకు దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటి హుస్నాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అర్హులైన దళిత జర్నలిస్టులందరికి దళిత వర్తింపజేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ,అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ లు బోజు రమాదేవి రవీందర్, బొజ్జ హరీశ్. మాజీ జెడ్పీటీ మాలోతు బీలునాయక్, భూక్య లక్ష్మణ్, డీడబ్ల్యుజెఎస్ హుస్నాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లింగాల ప్రవీణ్. ముఖ్య సలహదారులు గడిపె సతీష్ కుమార్, సహాయ కార్యదర్శి పొడిశెట్టి కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు వేల్పుల సంపత్, చిట్యాల పర్శరాములు, చిట్యాల రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక నృత్య ప్రదర్శనలో హైందవి రాజ్ ప్రతిభ



నవతెలంగాణ-కొల్చారం

భరత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ వారి సౌజన్యంతో లలిత రావు, రమణ రావుల ఆధ్వర్యంలో నాట్య తరంగిణి మహోత్సవ్ 2023 కార్యక్రమం విశాఖపట్నం లోని అల్లూరి సీతరామ రాజు విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా వైజాగ్ మేయర్ గోలాగోని హరి, వెంకట కుమారిలు హాజరయ్యారు. ఈ సాంస్కృతిక నృత్య ప్రదర్శనకు ఎంపికైన మెదక్ పట్టణానికి చెందిన స్పెషల్ బ్రాంచ్ పోలీస్ రాజ్‌కుమార్ కూతురు హైందవి రాజ్ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని హైందవి రాజ్ కు నర్తన కృష్ణ అవా ర్డును ప్రదానం చేశారు. దీంతో పలువురు అభినందించారు.

పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేక చర్యలు



నవతెలంగాణ-మెదక్

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకుని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని వివిధ మత పెద్దలకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సోమవారం సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరు తమ మతాన్ని గౌరవించుకుంటూ ఇతర మతాలను గౌరవించాలని సూచించారు. దేవాలయాలు, మజీద్‌లలో, గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లోని వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ఎవరు నమ్మవద్దని, వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఉద్దేశపూ ర్వకంగా పోస్టులు పెట్టే వారి పై పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పశువుల అక్రమ రవాణా విష యంలో పశు సంవర్ధకశాఖ అధికారులతో సమన్వయం చేసు కుంటూ అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడైనా పశువుల రవాణా చేసే క్రమంలో సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి, సంబంధిత పశుసంవర్ధకశాఖ అధికారుల పర్యవేక్షణలో సరైన పత్రాలుంటేనే అనుమతించాలన్నారు. జిల్లాల సరిహద్దులు, జిల్లా కేంద్రాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. గోవుల అక్రమ రవాణా చేయకుండా చెక్‌పోస్ట్ దగ్గర ఉన్న సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఒక చోటు నుండి ఇంకోచోటికి పశువులను తరలిస్తే సంబంధిత వెటర్నరీ డాక్టర్ ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే పశువులను తరలించవచ్చని, సంతలలో పశువులను కొన్నవారు, అమ్మేవారికి క్రయ విక్రయాల రసీదు తప్పకుండా ఉండాలని సూచించారు. ఆవుల అక్రమ రవాణా చేస్తే చెక్ పోస్టు దగ్గర ఉన్న పోలీసులు అట్టి వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు.

రైతుల సమస్యలు ఆర్డీఓ దృష్టికి..



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర మంజీర రైతుసంఘం తరవున సోమవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. రైతులు ఎదురుకుంటున్న సమస్యల గురుంచి, ధరణి, రెవిన్యూ, భూ సమస్య లు గురుంచి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పృథ్వి రాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్, అశోక్ రాజ్, పాటిల్ గోవురాజు, బీరప్ప, సంగమేశ్వర్, కుమార్ మాణిక్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

సభ్యత నమోదు త్వరితగతిన చేపట్టాలి



నవతెలంగాణ-మెదక్‌టౌన్

పార్టీ సభ్యత్వ నమోదును త్వరితగతిన చేపట్టాలని టీడీపీ ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ గంగాధర్‌రావు అన్నారు. మెదక్ పార్టీ కార్యాలయంలో గంగాధర్‌రావు అధ్యక్ష తన సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు, మండల కమిటీలపై చర్చించారు. అనంతరం గంగాధర్ రావు మాట్లాడుతూ.. త్వరలోనే అన్ని మండలాల్లో పార్టీ కమిటీలను పూర్తి చేసుకోవాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ పునర్వైభవం సాధిస్తు ందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ కీలకంగా మారుతుందన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అఫ్జల్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఏకే రమేశ్ చందర్, పార్లమెంట్ ఉపా ధ్యక్షులు సత్యానారాయణ రెడ్డి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి రామస్వామి గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

మెదక్‌లో జరిగిన స్వర్ణకారుల సంఘం ఎన్నికల్లో చేగుంట పట్టణానికి చెందిన స్వర్ణకారుడు దాసోజు కృష్ణమూర్తికి మెదక్ జిల్లా స్వర్ణకార సంఘంలో ఉపాధ్యక్ష పదవి దక్కింది. ఈ సందర్భంగా సోమవారం చేగుంట మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తుడుపునూరి మహేష్ లు, దాసోజి కృష్ణమూర్తిని ఆయన నివాసంలో శాలువాతో సన్మానించి.. అభినందనలు తెలిపారు. అనంతరం కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో, అభిమానంతో బాధ్యతలు పెట్టిన స్వర్ణకార సంఘ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నిస్వార్థంతో సంఘానికి పనిచేస్తానన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జూన్ 26 నుంచి జులై 31 వరకు పఠనోత్సవం నిర్వహించాలని మండల నోడల్ అధికారి సాంబయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం తో కలిసి పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో పుస్తకాల పఠనోత్సవం చేయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యాశాఖ ఆదేశాల మేరకు పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ధారాళంగా చదవడం అలవాటు చేసుకోవడం, చదువుతూ ఆనందం పొందడం, స్వతంత్ర పాఠకులుగా ఎదగడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. పాఠశాల స్థాయి లో ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమం నిర్వహించాలని.. ప్రధానోపా ధ్యా యులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతిరోజు పుస్తక పఠనం కోసం ఒక పీరియడ్ కేటాయించాలన్నారు. నేల్ల బల్లపై పదాలను రాసి ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాములు, సీఆర్పీ రాజు పాల్గొన్నారు.

శ్రీవిద్య పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలకు చెందిన ఏం. శశాంక్ నవోదయకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా సోమ వారం ఒక ప్రకటన తెలిపారు.. మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన శశాంక్ ఎన్నిక కావడంతో గ్రామస్తులు సైతం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ గుప్తా మాట్లాడుతూ.. ప్రతి ఏడాది పాఠశాల నుండి నవోద యకు విద్యార్థి ఎంపిక కావడం హర్షనీయ మన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల ప్రోత్సహం ఉండాలన్నారు. విద్యార్థి ఎంపిక కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టలాక్షప్ప, పి. సుమన్ విద్యార్థి శశాంక్ ను అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని విద్యాసంస్థలు బంద్

నవతెలంగాణ-వెల్దుర్తి

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఏబీవీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బంద్ చేయిం చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల నాయకులు రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను విస్మరిస్తున్నదన్నారు. ప్రైవేటు కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్నదన్నారు. మన ఊరు-మనబడి పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెబుతున్నా.. ఆచరణలో మాత్రం విఫలమై ందన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నా, డొనేషన్ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ఫీజులను తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజా విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి

- మెదక్ కలెక్టర్ రాజర్షి షా
- ప్రజావాణిలో 101 దరఖాస్తులు



నవతెలంగాణ-మెదక్

ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా నలుమూలల నుంచి భూమి, ఇతర సమ స్యలకు సంబంధించి 101 అర్జీలు వచ్చాయి. ఈ నెలలో 5, 12, 19 తేదీల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని కొన్ని కారణాల వల్ల తాత్కాలికంగా రద్దు చేశారు. ఆ తరువాత నాలుగో వారం ప్రజావాణి ప్రారంభించడంతో జిల్లా వ్యాప్తంగా తమ సమస్యలను విన్నవించేందుకు అర్జీదారులు పెద్ద ఎత్తున తరలి రావడంతో కలెక్టరేట్ ప్రాంగణం కిక్కిరిసింది. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతీ సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజావాణిలో అర్జీలను అందజేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అయితే మండల స్థాయి అధికారుల వద్ద పరిష్కరించి సమస్యలు ఉంటేనే ప్రజావాణి దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు రావడం వలన రవాణా ఖర్చులతో పాటు సమయం వృథా అవుతుందనే విషయాన్ని గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులున్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-కొల్చారం

రిటైర్డ్ ఉద్యోగులకు ఈహెచ్ఎస్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కొల్చారం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సంబ వెంకటేశం అన్నారు. సోమవారం కొల్చారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్‌కు రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ.. ప్రతి నెల 1వ తారీఖున పెన్షన్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పెన్షనర్లు అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చేరితే పీఆర్సి ఒకటో సిఫార్సుకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ఈహెచ్ఎస్‌ను అమలు చేయాలన్నారు. ఈ-కుబేర్ లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సంజీవరావు, దశరథరాములు, సుధాకర్, బొద్దుల రమేష్ బాబు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ నాగవర్ధన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వెల్దుర్తి మండల అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ.. డిఆర్‌లను చెల్లించాలని కోరారు. ప్రతీ నెల మొదటి తేదీన పెన్షన్ చెల్లించాలన్నారు. 398 రూపాయలు కింద నియామకాలు జరిగిన స్పెషల్ ఉపాధ్యాయులకు నోషన్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. టీఎస్‌జీఆర్‌ఈఏ సంఘానికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రైతుబాంధవుడు కేసీఆర్‌కు ధన్యవాదాలు



నవతెలంగాణ-నార్సింగి

పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందజేస్తున్న సీఎం కేసీఆర్ రైతుబాంధవుడు అని.. ఈ సందర్భంగా రైతుల తరపున సీఎంకు బీఆర్ఎస్ నార్సింగి మండలా ధ్యక్షుడు మైలారం బాబు ధన్యవాదాలు తెలిపారు. నేటి నుంచి రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ అవుతున్న నేపథ్య ంలో సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల ఖాతాల్లో నేరుగా రైతుబంధు జమ చేస్తూ సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. యాసంగి పంట వరకు 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చా రని, వానాకాలం పంటకు వారికి తోడుగా నూతనంగా లక్షా యాభై వేల మంది పొడు రైతులకు అందించనున్నారన్నారు. దాదాపు డెబ్బై ఏడు వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతా లకు జమ చేస్తున్నారన్నారు. నేడు దేశానికే ఆహారం అందిం చే స్థాయికి రాష్ట్రాన్ని చేర్చిన, భారంగా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కొంత మందికి రైతులకు జరుగుతున్న మేలు కనిపించడం లేదనీ, గుడ్డిగా విమర్శిస్తు న్నారని, అలా విమర్శిస్తున్న వారి ఖాతా ల్లో కూడా రైతుబంధు జమ అవుతాన్నాయన్నారు.

ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే దళితబంధు అందించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

ఎన్నికల నోటిపికేషన్ కంటే ముందే రెండో విడత దళిత బంధు లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారంమెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి చౌరస్తాలో నిర్వహించిన దళిత సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా శంకర్ హాజరై మాట్లాడారు. ఎన్నికలలో ఓట్లు వెసుకొవడానికి కాకుండా దళితుల సమగ్రాభివృద్ధి కోసం దళితబంధును అమలు చేయాలన్నారు.రెండో విడత దళితబంధు పథకం అమలు కోసం విడుదల చేసిన జి.ఓలో కాల పరిమితి లేదని, దరఖాస్తులను ఎక్కడ చేసు కోవాలో ఆదేశించలేదన్నారు. దళితబంధు పథకం లబ్ధిదారులను ఆన్‌లైన్‌లో ఎంపిక చేసే పద్దతిని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. దళిత అభివృద్ధికి ఎంతో దోహదం చేసే దళితబంధును ఎన్నికల నోటిఫికేషన్ ముందుగానే లబ్దిదారుల, యూనిట్‌లను యుద్ధ ప్రతిపాదికన అమలు చేయాలన్నారు. గత బడ్జెట్‌లో దళితబంధు పథకానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయని గుర్తుచేశారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ.17,700 కోటను ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట్ యాదగిరి, యాదయ్య, అప్పాజిపల్లి సురేష్, దుబాషి సంజీవ్, పాతూరి రాజు,లద్ద నర్సింలు, మురళి,సామ్యూల్,మైస రాములు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ పట్టణానికి చెందిన గుడ్ల లక్ష్మి ఆర్థిక ఇబ్బందులతో ఇటీవలే మృతి చెందింది. మృతురాలి కుటంబ పరిస్థితితులు తెల్సుకున్న నిజాంపేట మం డల జెడ్పీటీసీ పంజ విజయ్‌కుమార్ రూ.5000 ఆర్థిక సాయాన్ని తన సన్నిహితుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు పంపించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జాల పోచయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, తిప్పనగుళ్ల బీఆర్ఎస్ అధ్యక్షులు సూర రాములు, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు స్వామి, తాడం శ్రీకాంత్ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు లక్ష్మణ్, టంకరి రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



పేదింటి వధువుకు ఆర్థిక తోడ్పాటు

నవతెలంగాణ- చేగుంట

మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన మేకల పోచమ్మ లచ్చయ్య దంపతుల కూతురు ఆకాంక్ష వివాహానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఆకాంక్ష వివాహం జులై ఆరో తేదీన ఉన్నదని.. ఈ సందర్భంగా ఎంపీపీ కార్యాలయంలో సోమవారం వధువు తల్లిదండ్రులకు సాయం అందించినట్టు ఎంపీపీ తెలిపారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితాను రూపొందించాలి



నవతెలంగాణ-మెదక్

ఓటర్ల జాబితాను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్, డిప్యుటి జిల్లా ఎన్నికల అధికారి రమేష్‌లతో కలిసి జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. ఓటరు నమోదుకు సంబందించిన ఎలాంటి సందేహాలకైన టోల్ ఫ్రీ నెంబర్ 1950, జిల్లా కాల్ సెంటర్ నెంబర్ 9391942246లను సంప్రదించాలని తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కోసం విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించి ఓటర్ హేల్ప్ లైన్ ఆఫ్, నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్‌ల ద్వారా ఓటర్ నమోదు గణనీయంగా పెంచాలని సూచించారు. రాజకీయ పార్టీలతో తరచు సమావేశాలను నిర్వహించి ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా రూపొందించి ఎన్నికలు సజావుగా జరిగేటట్లు చూడాలని తెలిపారు. ఓటర్ల సంఖ్య 1400 దాటితే కొత్త పోలింగ్ స్టేషన్లకు ప్రతిపాదనలు పంపాలని, ఒకే పోలింగ్ ప్రాంతంలో 4 అంతకంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్‌లు ఉంటే మార్చాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్, నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు సాయిరామ్, శ్రీనివాసులు, ఎన్నికల నోడల్ అధికారులు, ఏఈఆర్‌ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



నవతెలంగాణ-చేగుంట

వికలాంగులకు గృహలక్ష్మి పథకంలో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, సామాజిక భద్రత, పెన్షన్ పెంపు, ప్రతీ కుటుంబానికి అంత్యోదయ రేషన్ కార్డు, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు గౌతమ్ డిమాండ్ చేశారు. చేగుంట మండలం పులిమామిడి, బోనాల గ్రామాల్లో సోమవారం వికలాంగుల కమిటీలు అధ్యక్ష, ఉపాధ్యక్షులను కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, జీవో నెంబర్ 25ను మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. వికలాంగులు ఏ ఒక్క పథకం కూడా నోచుకోలేదని, ఎన్ని ప్రభుత్వాలు మారిన వికలాంగులను చిన్నచూపు చూస్తుందన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడి, సామాజిక అణిచివేతకు వివక్షత అవమానాలకు గురవుతున్న వారిలో వికలాంగులు అధికంగా ఉన్నారని, ప్రభుత్వాలు కూడా అదే విధంగా వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. వికలాంగుల సామాజిక భద్రత పెన్షన్ పెంపు జూలై 10వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల కమిటీల అధ్యక్షులు నెల్లూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింత కింది ముత్యాలు, కార్యదర్శి చంద్రం, కోశాధికారి అమిష్, కార్యదర్శి నవీన్, సలహాదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఛలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని పార్టీలన్నీ మాదిగలకు 13 ఎమ్మెల్యే, రెండు ఎంపీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిజాంపేటలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని, అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, మాదిగల జనాభా ప్రకారం వచ్చే అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్లో సీట్ల కేటాయింపు చేయాలని, దళితులకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం మూడు లక్షల సాయాన్ని రూ.10 లక్షల వరకు పెంచాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 5000 మంది దళితులకు దళితబంధు అమలు చేయాలని, డప్పు చెప్పు వృత్తిదారులకు తక్షణమే రూ.2000 పెన్షన్ ప్రకటించాలని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీలు మాదిగలకు 13 అసెంబ్లీ సీట్లు కేటాయించాలనే డిమాండ్‌లతో 30న ఇందిరా పార్క్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో గ్రామ, మండల, జిల్లా కమిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నిజాంపేట మండల అధ్యక్షుడు జనగమ స్వామి, రామాయంపేట మండల అధ్యక్షుడు మద్దూరి రాజేందర్ మాదిగ, మద్దూరి ప్రవీణ్, మల్లుపల్లి శేఖర్, తుడుం భానుప్రసాద్, శేభుగళ్ల సుధీర్. తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులకు భూమి పూజ



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని పెద్దతాండాలో సర్పంచ్ చత్రియా నాయక్ అధ్యక్షతన మన ఊరు-మనబడి పనులకు సోమవారం ఎంపీపీ చిందం సబిత రవీందర్, జెడ్పీటీసీ బానాపురం కృష్ణారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.16 లక్షలు, మరుగుదొడ్లకు రూ.3 లక్షల మంజూరు అయ్యాయన్నారు. పెద్ద మనస్సుతో బడుల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసిన జిల్లా మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ ఈఓ బాలూ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ గ్రామాధ్యక్షుడు బాషా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మెదక్ ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ డిపోలో నేడు రక్తదాన శిబిరం నిర్వహించ నున్నట్లు డిపో మేనేజర్ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో ఆర్టీసీ ఉద్యోగులే కాకుండా దాతలు ముందుకొచ్చి రక్తందానం చేయాలని కోరారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
మంగళవారం 27 జూన్ 2023



రైతుబంధుతో రైతుల కష్టాలు దూరం



నవతెలంగాణ- గజ్వేల్
ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని పంట పెట్టుబడి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు నిధులు జమ అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మాట్లాడుతూ రైతుబంధుతో రైతులకు అప్పుల బాధ తప్పిందన్నారు. పెట్టుబడి సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రం రాష్ట్రాన్ని ఆర్థికంగా అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టినా సీఎం కేసీఆర్ రైతుబంధును విజయవంతంగా పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడెక్కడా ఎరువుల కరువు లేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్లు బాలకిషన్, బాస్కర్ రెడ్డి, యాదగిరి, మతిన్,బాబు యాదవ్ ప్రవీణ్ , నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

పోతారంలో బీఆర్ఎస్ నూతన కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-దుబ్బాక రూరల్
దుబ్బాక మండల పరిధిలోని పోతారం గ్రామంలో మెదక్ ఎంపీ ఆదేశాల మేరకు సోమవారం నూతన బీఆర్ఎస్ నూతన కమిటీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు 9వ బూత్ కన్వీనర్ నిమ్మల శ్రీధర్‌గౌడ్‌తో పాటు గ్రామ శాఖ అధ్యక్షునిగా కల్వకుంట్ల రాజు, బీసీ కమిటీ అధ్యక్షునిగా కుమ్మరి రమేష్, రైతు కమిటీ అధ్యక్షునిగా కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి కమిటీ అధ్యక్షునిగా కర్రోళ్ల నాగరాజు, మైనార్టీ కమిటీ అధ్యక్షునిగా ఎండీ రాజ్ మహమ్మద్,సోషల్ మీడియా అధ్యక్షునిగా సల్కం లింగం, యూత్ కమిటీ అధ్యక్షునిగా కల్వకుంట్ల ప్రణీత్ రెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ జీవన్ రెడ్డి అంజిరెడ్డి , గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెటే రక్ష

- అరేపల్లిలో హెల్మెట్ల పంపిణీ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్
రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెటే రక్ష అని కేఆర్ఆర్ ఫౌండేషన్ రజనీకాంత్‌రెడ్డి అన్నారు. దుబ్బాక మండలం ఆరేపల్లి గ్రామంలో సోమవారం మనకోసం కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారు హెల్మెట్‌ను ధరించే ప్రయాణం చేయాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే హెల్మెట్ తప్పనిసరి ధరించాలన్నారు. గతంలో హెల్మెట్లు ధరించక రోడ్డు ప్రమాదంలో వాహన దారులు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని గుర్తు చేశారు. నేడు దుబ్బాక మండల పరిధిలోని గ్రామాల్లో అలాంటి ఘటనలు ఎక్కడా జరగొద్దనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు హెల్మెట్లు ధరించండి ప్రాణాలను కాపాడుకోండని సూచించారు. ఈ గ్రామానికి మరింత సేవ చేస్తానని, ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని ప్రజలను కోరారు. వాహనదారుల కోసం కే ఆర్ ఆర్ అధినేత చేస్తున్న మంచి పనిని ఆ గ్రామ సర్పంచ్ శెట్టి లక్ష్మి సంతోష, చికొడ్ ఎంపీటీసీ రాంరెడ్డి, రఘోత్తంపల్లి సర్పంచ్ దేవిరెడ్డి, పోతారం సర్పంచ్ జనార్ధన్ రెడ్డి అభినందించారు. అంతకుముందు యువత, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను సద్వినియోగం చేసుకుని ప్రయాణం సాగించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి సంతోష కృష్ణంరాజ్, ఎంపీటీసీ రామిరెడ్డి, రఘోత్తం పల్లి సర్పంచ్ దేవిరెడ్డి, పోతారం సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మూర్తి కరుణాకర్ రెడ్డి, తొగుట అనిల్, మోహన్ రెడ్డి, శేఖర్, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.



ఏక కాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి
బీఆర్ఎస్ ప్రభుత్వమిచ్చిన రూ.లక్ష రుణమాఫీని ఏక కాలంలో అమలు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావుకు వినతిపత్రమందజేశారు. వ్యవసాయ సాగుకోసం రైతులు తీసుకున్న అప్పులకు ప్రభుత్వమందజేస్తున్న రైతు బందు పెట్టబడి సాయం వడ్డీలకే సరిపోతుందని, ఇప్పటికైనా బీఆర్ఎస్ ప్రభుత్వమిచ్చిన రైతు రుణమాఫీ హామీని అమలు చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని సీపీఐ(ఎం) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,నాయకులు సాయి కృష్ణ,బోనగిరి లింగం,ఉత్కం రమేశ్ పాల్గొన్నారు.

శరవేగంగా పద్మశాలి సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-దుబ్బాక
పద్మశాలి సభ్యత్వ నమోదు ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుందని దుబ్బాక పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి అన్నారు. సోమవారం దుబ్బాకలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆగస్టు 6న ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ద్వారా రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదుకు ఈ నెల 27 చివరి తేదీ ఉన్నందున సిద్దిపేట జిల్లాలోని పద్మశాలీలు రూ.100 చెల్లించి తమ సభ్యత్వ నమోదును చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9885364814 ను సంప్రదించాలన్నారు. జిల్లా సెక్రెటరీ శ్రీరామ్ రామకృష్ణ ప్రభు,ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి రవీందర్, పద్మశాలి సమాజ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

30న ఎమ్మార్పీఎస్ చలో హైదరాబాద్



నవతెలంగాణ-నంగునూరు
మాదిగల జనాభా ప్రకారం రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని పార్టీలన్నీ మాదిగలకు 13 ఎమ్మెల్యే, 2 ఎంపీ స్థానాలను కేటాయించాలని ఈనెల 30న చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. నంగునూరులో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా 70 లక్షల పైగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మాదిగలు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి దేవలపల్లి రాజు, కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్, దమ్మ గళ్ళ బిక్షపతి, దేవులపల్లి మహేందర్, దేవులపల్లి నర్సింలు, దేవులపల్లి నితిన్ పాల్గొన్నారు.

కిస్సా కుర్సీకా పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేట: కవి డాక్టర్ సుధాకర్ రచించిన కిస్సా కుర్సీకా హిందీ అనువాద గ్రంథాన్ని మంత్రి క్యాంప్ ఆఫీసులో సోమవారం మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. కథాశిల్పి ఐత చంద్రయ్య కథలను అనువదించారు. కార్యక్రమంలో కవులు, నాయకులు పాల సాయిరాం, సంపత్ రెడ్డి, రాధాకృష్ణ శర్మ, రాజేశం, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీసీ స్టడీసర్కిల్‌లో సివిల్స్‌కు లాంగ్ టర్మ్ కోచింగ్

నవతెలంగాణ-సిద్దిపేట: బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీస్ సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు లాంగ్ టైం కోచింగ్ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ సిద్దిపేట డైరెక్టర్ డాక్టర్ కృష్ణదయాసాగర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆసక్తిగల బీసీ అభ్యర్థులు జూలై 10 వరకు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్సైట్లో అప్లై చేసుకోవాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఓయూలోని బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 040-27077929, 7780359322 ను సంప్రదించాలని సూచించారు.

మహిళ అదృశ్యం



నవతెలంగాణ-దౌల్తాబాద్: మహిళ అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీ సుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శేరుపల్లి గ్రామానికి చెంది న కమ్మరి జ్యోతి జూన్ 22వ తేదీన దౌల్తాబాద్ పట్టణానికి వెళ్లి వస్తానని ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తమ బంధువుల వద్ద వెతికారు. ఆదివారం రాత్రి వరకు వెతికిన ఫలితం లేకపోవడంతో అన్న కమ్మరి యాదగిరి రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



నవతెలంగాణ-మిరు దొడ్డి: రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాల్ రాజు అన్నారు. పార్టీలో గ్రూపు తగాదాలు ఉన్నాయని అసత్య ప్రచారాలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాల్ రాజు మాట్లాడుతూ, పార్టీలో ఎలాంటి గ్రూపు తగాదాలు లేకున్నా కొన్ని పత్రికల్లో బిఆర్ఎస్ పార్టీలో చీలికలు ఏర్పడ్డాయని, గ్రూపు తగాదాలు నడుస్తున్నాయని వరుస కథనాలు రాయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పార్టీలోని నాయకుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వస్తున్న కథనాలను నమ్మవద్దని కార్యకర్తలకు సూచించారు. తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తలతో పాటు నాయకులు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యం గా పనిచేస్తామని తెలిసి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

పుస్తక పఠనం కోసం ఒక పీరియడ్ కేటాయించాలి

- రాష్ట్ర అకాడమిక్ అడ్వైజర్ శ్రీ వినాయక్

నవతెలంగాణ - సిద్దిపేట
ప్రతిరోజు పుస్తక పఠనం కోసం ఒక పీరియడ్ కేటాయించాలని, ప్రతి ఉపాధ్యాయుడు తన సబ్జెక్టుకు సంబంధించిన అంశాన్ని విద్యార్థులతో పది నిమిషాలు బాహ్య పఠనం చేయించాలని రాష్ట్ర పాఠ్య పుస్తకాల రచయిత, అకాడమిక్ అడ్వైజర్ వినాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం పఠనోత్సవం కార్యక్రమంపై ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 జూలై వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి 10వ తరగతి వరకు విద్యాశాఖ ఆదేశాల మేరకు పఠనోత్సవం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. చార్టులపై, నల్లబల్లపై పదాలను రాసి ప్రదర్శించాలని, గ్రంథాలయ పీరియడ్‌లో ప్రతిరోజు విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించాలని, మూడు రోజులు మాతృభాషలో మిగతా మూడు రోజులు ఆంగ్ల భాషలోని కథల పుస్తకాలు చదివించాలని తెలిపారు. గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా పుస్తకాలు గ్రంథాలయం నుండి ఎంపిక చేసుకుని చదివేల ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు చదివే స్థాయిని బట్టి వారిని గ్రూపులుగా విభజించి ఒకరికొకరు సహాయం చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇంటి వద్ద కూడా విద్యార్థులు చదివే విధంగా వారికి గ్రంథాలయ పుస్తకాలతో పాటు రకరకాల మ్యాగజిన్‌లు ఇవ్వాలని, వాటిని తల్లిదండ్రులకు చదివి వినిపించమని చెప్పండని తెలిపారు. ప్రతిరోజు ప్రార్థన సమయంలో ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులచే పుస్తకాలను చదివించాలని, ప్రతి ఉపాధ్యాయుని వద్ద తమ తరగతిలో వారి వారి సబ్జెక్టులో ఎంత మంది విద్యార్థులు ధారాళంగా చదువుతారు, ఎంతమంది నెమ్మదిగా చదువుతారు, ఎంతమంది చదువు రానివారు ఉన్నారు వివరాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల వద్ద మొత్తం పాఠశాలకు సంబంధించిన వివరాలు ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, నోడల్ అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ బి. భాస్కర్, సిద్దిపేట అర్బన్ మండలం ఎంఈఓ యాదవ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకటేశం, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోట ప్రభు, ఉపాధ్యాయులు కవిత, జయదేవి, శ్రీలత, శ్రీదేవి, పర్శరాములు, రాజిరెడ్డి పాల్గొన్నారు



చెరువుకు అడ్డంగా మట్టిపోసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోదా అరుణ్ యాదవ్

నవతెలంగాణ-కొండపాక
చెరువుకు అడ్డంగా మట్టి పోసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోదా అరుణ్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామ పరిధిలో ఉన్న బండచెరువుకు వచ్చే నీటికి అడ్డంగా మట్టిని పోసి పెట్రోల్ బంక్ నిర్మిస్తున్న హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిపై చర్యలు తీసుకొని మట్టిని తొలిగించాలని కోరారు. బండచెరువు పరిధిలో సుమారు 300 ఎకరాల ఆయకట్టు ఉందని, ప్రస్తుతం చెరువుకు అడ్డంగా మట్టిని పోయడం వలన చెరువులోకి వచ్చే నీరు రావడం లేదన్నారు. సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో 2 మీటర్ల ఎత్తులో మట్టిని పోయడంతో చెరువు నీటి మట్టం తగ్గడం, ఎఫ్‌టీఎల్ పరిధిని తొలగించారని ఆరోపించారు. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. పెట్రోల్ బంక్ నిర్మాణం కొనసాగుతున్నదని, గ్రామానికి, రైతులకు నష్టం చేసే విధంగా, ఉపాధి కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్న, రోడ్డు ప్రమాదానికి కారణమవుతున్న పెట్రోల్ బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా పోసిన మట్టిని వెంటనే తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.




విద్యతోనే సమాజంలో ఉన్నత విలువ

నవతెలంగాణ-రాయపోల్
విద్యార్థులు చదువుకుంటేనే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు ఉంటుందని ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం అరెపల్లి ప్రాథమిక పాఠశాలలో రాయపోల్ మండల కేంద్రానికి చెందిన యేళ్ల శ్రావణ్ కుమార్ రెడ్డి సహకారంతో పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన యేళ్ల నాగలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇల్లు శ్రావణ్ కుమార్ రెడ్డి సహకారంతో పాఠశాల విద్యార్థులందరికీ నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తారని వారికి సరైన ప్రోత్సాహం కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మట్టిలో మాణిక్యాలు తయారవుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ మెరుగైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్యా సామాన్యులకు అందనీ ద్రాక్షగా మారిందని అధిక ఫీజులు చెల్లించి పాఠశాలలో పిల్లలు చదివించే స్థాయిలో సామాన్య ప్రజలు లేరన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆరేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు పంపిణీ చేసినందుకు శ్రావణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కనకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



బీసీల పట్ల వైఖరి మార్చుకో కౌశిక్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్
ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి బీసీల పట్ల అహంకారపు మాటలను అదుపులో పెట్టుకోవాలని తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సిలివేరి ఇంద్ర గౌడ్ అన్నారు. గజ్వేల్ లో సోమవారం మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఒక వేడుకలో బిసి నాయకుడు జి ఎస్ ఆర్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ అజయ్ ముదిరాజ్ ను కిడ్నాప్ చేసి ఇష్టం వచ్చినట్లు అనరాని మాటలు అని తీవ్ర పదజాలంతో మానసిక వేదనకు గురి చేసి బి సీ కులాన్ని అవమానించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తీరు మార్చుకోవాలని వెంటనే అజయ్ ముదురాజ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో గవర్నర్ పై అనుచితుల వ్యాఖ్యలు చేసి బిసి యువకులపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట



నవతెలంగాణ-మిరు దొడ్డి
రైతు సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని ఎంపీపీ గజ్జల సాయిలు, పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పంట పెట్టుబడి సహాయం కింద రైతుబంధును నేటి నుండి రైతు ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయడానికి రైతు బంధు పథకం ద్వారా డబ్బులను అందజేసి అన్నదాతలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమ లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసాన్ని ప్రజలకు వివరిస్తాం

- కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్

నవతెలంగాణ-సిద్దిపేట
9 ఏళ్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలను ఏ విధంగా మోసం చేశారో, ఏ విధంగా నష్టపరిచారో ప్రజలకు వివరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ సూర్య వర్మ ఆధ్వర్యంలో ఓబిసి డిక్లరేషన్ సన్నాహక సమావేశం సిద్దిపేటలో సోమవారం జరిగింది. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి, ర్యాలీగా సూర్య వర్మ ఇంటికి చేరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్ కార్గె, రేవంత్ రెడ్డి సూచనలతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో రైతుల కోసం రైతు డిక్లరేషన్, యూత్ కోసం యూత్ డిక్లరేషన్ చేశామని, త్వరలోనే ఓబిసి డిక్లరేషన్ చేస్తామని, అందుకోసం ప్రతి జిల్లాలో సన్నాక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా సిద్దిపేటలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాజిక తెలంగాణ వైపు అడుగులు వేస్తున్నామని, ఓబీసీలలో ఉన్న 130 కులాలకు లబ్ధి చేకూరే విధంగా డిక్లరేషన్ రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గత పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏ విధంగా సంక్షేపథకాలను తీసుకొచ్చిన వాటిని వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి మాట్లాడుతూ సిద్దిపేటలో పార్టీకి బలమైన క్యాడర్ ఉందని, గత ఎంపీ ఎన్నికలలో నియోజకవర్గంలో 33 వేల ఓట్లు పడ్డాయని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన నాయకులకు ఎక్కువ పదవులు వస్తే ఇంకా కష్టపడి పని చేస్తారని, దానిపై శ్రీకాంత్ గౌడ్ దృష్టి సారించాలన్నారు. నెలకు ఒకసారైనా సిద్ధిపటకు వచ్చి నాయకులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ మాట్లాడుతూ తాము చేపట్టిన ర్యాలీకి మంచి స్పందన వచ్చిందన్నారు. రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు ఏ కార్యక్రమమైనా విజయవంతం కావడానికి తమవంతుగా కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప మహేందర్ రావు, చంద్రశేఖర్, అత్తు, నరసింహారెడ్డి, షాబుద్దీన్, ఖలీ ముద్దీన్, బొమ్మల యాదగిరి, మార్క సతీష్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, సీతా బాలు, శ్రీకాంత్, జిత్తు పాల్గొన్నారు.



ఏబీవీపీ ఆధ్వర్యంలో తరగతుల బహిష్కరణ

నవతెలంగాణ-నంగునూరు
ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నంగునూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఎబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలల తరగతులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎబీవీపీ నాయకులు తుపాకుల నరేష్, లవకుమార్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందజేయలేదని, మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులకు నియంత్రణ లేకుండా మేనేజ్మెంట్ విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి ప్రభుత్వం అడ్డుకట్ట వేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు, ఇప్పటికైనా ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు విద్య అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తిరుపతి రెడ్డి, దోమల సూర్యం, చందు,కృష్ణ ప్రసాద్,లోకేష్, వెంకట్,చరణ్,అజయ్ పాల్గొన్నారు.



గాజులపల్లిలో విద్యార్థి విభాగ కమిటీ నియామకం



నవతెలంగాణ -దౌల్తాబాద్
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గాజులపల్లి గ్రామంలో విద్యార్థి, యువత కమిటీలను వేయడం జరిగింది. యూత్ అధ్యక్షులుగా నిఖిల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎండి షాదుల్, బిఆర్ఎస్వీ అధ్యక్షులుగా బి ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా పి ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత విద్య, వైద్య, ఐటీ రంగాల్లో తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దళిత బంధు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కళ్యాణలక్ష్మి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ అనేక ప్రైవేటు కంపెనీలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మోహన్‌రావు, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు, గాజులపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అద్యక్షులు చంద్రం, బిఆర్ఎస్వీ దౌల్తాబాద్ అధ్యక్షులు ఆనంద్, దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్వీ నాయకులు ప్రేమ్ కుమార్, పంజా స్వామి, సుమన్, సత్యపాల్, పాశం ప్రభాకర్ తదితరులు గ్రామ యువత పాల్గొన్నారు.

ఆషాఢ ఉత్సవాలకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ-మర్కుక్: మండలంలోని బావానందపూర్ గ్రామంలోని పాండురంగ ఆశ్రమ ఆషాడ ఉత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు సోమవారం హైదరాబాదులో తన నివాసంలో ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డితో కలిసి ఆశ్రమ నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, రాధాపతి శర్మ, తదితరులున్నారు.



బీఎస్పీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రంగదాం బాను

నవతెలంగాణ-నంగునూరు



బీఎస్పీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగదాం బాను ఎన్నికయ్యారు. నంగునూరు మండలానికి అధ్యక్షులుగా ఉన్న రంగధం భానునూ సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఇంకా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ తన పనిని గుర్తించి నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ నియామకం చేశారని తెలిపారు. నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నంగునూరు మండలం ఇంచార్జ్ ఎన్నుకొని నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి యాదగిరి, జిల్లా కోశాధికారి రోమాల బాబు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి బాకురి అశోక్ , ప్రధాన కార్యదర్శి ఈర్ల మల్లేష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి పొన్నాల నరసింహులు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -దౌల్తాబాద్



మండల పరిధిలోని ఇందు ప్రియాల్ అంబేద్కర్ చౌరస్తాలో రెండో విడత దళిత బంధు విడుదల చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పిఎసిఎస్ చైర్మన్ వెంక రెడ్డి, ఎంపీటీసీ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్, దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంబగ యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు బైండ్ల యాదగిరి, ఎండి షాదుల్లా, పాఠశాలల చైర్మేన్లు వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ వివిధ కమిటీల అధ్యక్షులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కోనాయపల్లికి ఆశా వర్కర్ మంజూరు

నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ ప్రాథమిక పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వైద్య అధికారి బత్తుల నాగ రాజు తెలిపారు. ఆశా వర్కర్ పోస్టు కోసం గ్రామానికి చెందిన మహిళలు 10వ తరగతి ఫస్ట్ క్లాస్‌లో పాసై, 25 నుంచి 35 సంవత్సరాల వయస్సు వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దళిత బంధు పథకంలో ఎస్సీ ఉపకులాలకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-కొమురవెల్లి: రెండో విడత దళిత బంధు పథకంలో ఎస్సీ ఉప కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు అన్నారు. సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ ఆదేశాల మేరకు రెండో విడత దళిత బంధు పథకంలో ఎస్సీ ఉపకులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యరాజు, బాలాజీ, మధు విధమౌళి, వెంకట్, గణేష్., గడ్డం మధు పాల్గొన్నారు.

మర్కుక్‌ను సందర్శించిన జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రొఫెసర్




నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్, ఎర్రవల్లి గ్రామాలను జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ హైద్రాబాద్ ప్రొఫెసర్ రాజేశ్వర్ సోమవార అడిషనల్ డీర్డీవో కౌసల్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు రెండు గ్రామాల ప్రజలు, మహిళా సంఘ సభ్యులతో గ్రామాల్లో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. పల్లెప్రగతి, హరితహారం కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగి, గుణాత్మక మైన మార్పు వచ్చిందని ప్రజలు అధికారులకు వివరించారు. సక్రమమైన ప్రణాళిక, ఆచరణ ద్వారా మార్పు సాధ్యపడిందని చెప్పారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారే స్వంతంగా ఏదైనా వ్యాపారం చేయాలని సూచించారు. ఇందుకు ఎస్‌హెచ్‌జీ గ్రూపులను ఉపయోగించు కోవా లని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్, ఎంపివో రాజలింగం, ఈసీ రాజు, సర్పంచులు భాస్కర్, భాగ్యాభిక్షపతి, సీసీ లు, కార్యదర్శులు, టి ఏ లు, ఎస్ హెచ్ జి సభ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

ముట్రాజ్‌పల్లి హిందూ స్మశానవాటికను వెంటనే నిర్మించాలి



నవతెలంగాణ- గజ్వేల్ : ముట్రాజ్‌పల్లి హిందూ స్మశానవాటికను వెంటనే నిర్మించాలని బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి అసంపూర్ణంగా ఉన్న హిందూ స్మశాన వాటికను వెంటనే నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో "ముట్రాజ్ పల్లి 05, 17 వార్డులకు సంబంధించిన హిందూ స్మశాన వాటికను గత మున్సిపల్ పాలకవర్గంలో అరకొర పనులతో నిర్మించి, బోరు బావి వేసి వాడకంలోకి తేకుండా అసంపూర్ణంగా నిర్మాణాన్ని వదులు వేయడం జరిగిందన్నారు. పూర్తి స్మశాన వాటిక నిర్మాణంతో పాటు నీటి సౌకర్యాన్ని, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పిస్తూ వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, బీజేవైఎం గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు ఆర్కే యాదవ్ ఉన్నారు.

రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాల



నవతెలంగాణ-గజ్వేల్ : భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో పల్లెపహడ్ ఆర్ ఆర్ కాలనీలో సోమవారం భజన మండలి సభ్యులతో 2 గంటల పాటు భజన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ముత్యాల తలంబ్రాలను రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యాల తలంబ్రాలు మనకు అందించిన భద్రాచల దేవస్థానానికి మనమందరం ఋణపడి ఉంటామన్నారు. ఏ సంస్థకు ఇవ్వని సదావకాశం మన రామకోటి సంస్థకు ఇవ్వడం మన భక్తికి నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరు కూడా సమయాన్ని వృధా చేయకుండా భగవన్నామాన్ని స్మరించి ముక్తి మార్గములో ప్రయాణించాలన్నారు. పల్లెపహడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

లండన్‌లో దశాబ్ది దగా సమాలోచన

నవ తెలంగాణ - సిద్దిపేటఅర్బన్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు లండన్‌లో టీపీసీసీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా సమాలోచన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్ తెలిపారు. సోమవారం ఆయన లండన్ నుంచి మాట్లాడుతూ కో కన్వీనర్ రంగుల సుధాకర్, కార్యదర్శి నీలా శ్రీధర్, మహిళా విభాగం కో ఆర్డినేటర్ మేరీ ఎగ, సయ్యద్ అక్బర్ హుస్సేన్, శీలం శ్రీనివాస్ రెడ్డి, అవినాష్ గౌడ్ మరుపల్లి, గంగం మధుకర్ రెడ్డి, జవ్వద్ అయాన్, నరేష్ కుమార్, ఆదర్శ రెడ్డి, జవహర్ రెడ్డి, మధుకర్ అలవల, రోహిత్ రెడ్డి చందుపట్ల, సాయినాథ్ 22 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పాల్గొని చర్చించినట్లు తెలిపారు. చర్చా వేదికలో 9 ఏండ్ల పాలనలో వివిధ రంగాల్లో కేటాయించిన నిధులు, ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 9 ఏండ్ల కు దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వం ధనంతో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేసుకోవడం శోచనీయమన్నారు. 9 ఏండ్ల లో విద్య, వైద్య, ఆరోగ్య, ఉద్యోగ కల్పన.. ఇలా అన్ని రంగాల్లో కెసిఆర్ చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ నాటిన విత్తనాల ఫలితాలే కాలక్రమేణా పెరిగిన అభివృద్ధి పై కెసిఆర్ తన పేరు చెప్పుకొని ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. 2014 తెరాస మేనిఫెస్టో లో ఎన్నారై సెల్ ఏర్పాటు చేసి, 500 కోట్ల నిధులతో గల్ఫ్ బాధితులకు బాసటగా ఉంటామని నమ్మబలికి, నేడు 9 ఏండ్లకు కూడా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదని, ఇదే కెసిఆర్ దశాబ్ది దగ కు చక్కని ఉదాహరణ గ పేర్కొన్నారు. 2014 లో అధికారం లోకి వచ్చిన 3 నెలల్లోనే ముస్లిం మైనారిటీ వర్గాలకు 4 శాతం ఉన్న రిజర్వేషన్స్ ని 12 శాతం చేస్తామని చెప్పి 9 ఏండ్లుగా నీరు గార్చి దగా చేసినారని పేర్కొన్నారు. కేజీ టు పీజీ పేరు అంటూ అధికారం లోకి వచ్చి ఈ 9 ఏండ్ల లో కేజీ టూ పీజీ విద్యా వ్యవస్థ ని ధ్వంసం చేశారని అన్నారు. ప్రభుత్వ బడుల్లో నియామకాలు లేవు, ఖాళీలు భర్తీ లు లేవు, ప్రాథమిక విద్య దాదాపు పూర్తిగా ప్రయివేటు పరం చేశారు, ఇంటర్ మార్కుల్లో గోల్మాల్, వివిధ ఎంట్రెన్స్ లలో ప్రశ్న పత్రాల లీకేజ్, యూనివర్సిటీ లలో ఖాళీల భర్తీ చేయకపోవడం, ప్రయివేటు యూనివర్సిటీ లు ఏర్పాటు చేయడం, ఐఐటి లో కూడా విద్యార్థుల ఆత్మ హత్యలు.. ఇలా పూర్తి విద్యా వ్యవస్థ ని ధ్వంసం చేశారని అన్నారు. ధర్నా చౌక్ ఎత్తి వేత, ఉద్యోగ నేతల అరెస్ట్, ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత పై నిరసన కార్యక్రమాల పై ఉక్కు పాదంతో అణిచివేత, రైతులకు బేడీలు, తమ ప్రజా విధానాలని ఎత్తి చూపుతున్న జర్నలిస్టులపై దౌర్జన్యం, వేధింపులు, అణిచివేత చేస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా, వివిధ పంటలకు మద్దతు ధర ఇవ్వకుండా, కల్తీ విత్తనాలు అరికట్టడంలో విఫలమైందని, ఎరువులు, పెస్టిసైడ్ ధరలు నియంత్రణ చేయకుండా, రైతుబంధు పేరుతో దగా చేస్తూ, రైతులకు వ్యవసాయం ద్వారా రాబడి, లాభాల్లో వాటా తగ్గే విధంగా కెసిఆర్ ప్రభుత్వం విధానాలు ఉన్నాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ పాలనకు ముగింపు పలికి , రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో సామాజిక న్యాయాన్ని పొంది, సమూలాభివృద్ధి పొందుతామనే ఆశాభావం వ్యక్తం చేశారు.



తుల్జా భవానీరెడ్డికి చేర్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు

- మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కుటుంబ సభ్యులను తాను రాజకీయాలకు వాడుకుంటున్నాననడం సరికాదని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో సోమవారం అఖిలపక్షం, జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే కూతురు తుల్జా భవానీరెడ్డి, అతని అల్లుడిని తాను ఇంతవరకు చూడలేదని తెలిపారు. వారిని వాడుకుని రాజకీయాలు చేయాల్సిన అవసరం తన కుటుంబ సభ్యులకు లేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎక్కడా భూములు కబ్జా చేయలేదని, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దాదాపు 20 ఎకరాల భూమిని వివిధ ప్రభుత్వ సంస్థల నిర్మాణం కోసం దానం చేశానని తెలిపారు. ఎక్కడా భూమి కబ్జా చేయలేదని అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చేసిన తప్పును గ్రహించి తన కూతురు తుల్జా భవానీరెడ్డి మత్తడి భూమిని చేర్యాల ప్రజలకు రాసి ఇస్తాననడం హర్షించదగ్గ పరిణామమని, చేర్యాల ప్రాంత ప్రజల తరఫున తుల్జా భవానీరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజలు చైతన్యవంతులని, వారు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం వాడిని కాబట్టి ఈ ప్రాంతం మీద ప్రేమతో పని చేశానని, ఎక్కడా కబ్జాలు వంటి కార్యక్రమాలు చేయలేదని, ప్రస్తుత ఎమ్మెల్యే చేర్యాల మత్తడి స్థలం మొదలుపెడితే నర్మెట మండలంలో ఎస్టి బీద ప్రజలకు చెందిన 70 ఎకరాల భూమిలో ఫామ్ హౌస్, జనగామ ప్రాంతంలో 50 ఎకరాలు అక్రమంగా సంపాదించాడని ఆరోపించారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు ముత్తి రెడ్డి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి తానే దగ్ధం చేశానని చెప్పి నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేయించాడని తెలిపారు. ప్రాంతీయేతరుడు కాబట్టే ఈ ప్రాంతం మీద ప్రేమ లేదని ఈ ప్రాంత ప్రజలను నిలువుగా దోచుకుంటున్నాడని అన్నారు.

మత్తడి ప్రహరీ కూలగొట్టినప్పటి కేసులను ఉపసంహరించుకోవాలి

చేర్యాల పెద్ద చెరువు మత్తడి ప్రహరీ కూలగొట్టినప్పటి కేసులను ఎమ్మెల్యే కూతురు తుల్జా భవానీరెడ్డి ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. తాను దాదాపు నాలుగు దశాబ్దాల నుండి రాజకీయాల్లో ఉన్నానని భూములు కబ్జా చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ఇలాంటి ఎమ్మెల్యేను ఎక్కడా చూడలేదని తెలిపారు. ప్రాంతీయేతరుడు కాబట్టే ప్రజలను దోచుకు తింటున్నాడని అన్నారు. తుల్జా భవానీరెడ్డి భూమిని మున్సిపాలిటీకి రాసిస్తానని అనడం శుభపరిణామమన్నారు. ఎమ్మెల్యే తన భూ అక్రమాల కోసం ప్రతి మండలానికి పదిమంది రౌడీలను తయారు చేసుకున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా మారకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ప్రహరీ కూల్చివేసిన స్థలాన్ని పరిశీలించారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సిపిఐ మండల కార్యదర్శి అందె అశోక్, కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి,మంజే మల్లేశం, టిడిపి నాయకుడు ఒగ్గు రాజు, జేఏసీ చేర్యాల మండల కన్వీనర్ బొమ్మ గోని అంజయ్య గౌడ్, కాటం మల్లేశం, రాగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్‌కు అవార్డుల పంట

నవతెలంగాణ-ములుగు

సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించి.. ఏడు విభాగాలలో అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలను ఆదివారం రాత్రి గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన అదుర్స్ కార్యక్రమంలో రోటరీ త్రీ వన్ ఫైవ్ జీరో గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి అవార్డ్స్ కమిటీ చైర్మన్ రఘురాంరెడ్డి క్లబ్ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షులు ఏనుగు బాబు రెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలముగా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు ముఖ్యంగా అనాధలకు ఆర్థిక తోడ్పాటును అందించామని వివరించారు చిన్న క్లబ్బుల విభాగంలో గజ్వేల్ ప్రథమ స్థానం లో నిలవడం సభ్యులందరి కృషితో సాధ్యమైంది అన్నారు ఈ అవార్డ్స్ తో మరింత బాధ్యత పెరిగింది అని ఇంకా ముందు మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తూ నిరుపేద లకి అండగా ఉంటామని అన్నారు కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కరుణాకర్ రెడ్డి గ్రామ వికాస్ చైర్మన్ చంటి కార్యదర్శి బాబు గౌడ్ కోశాధికారి నరసింహారెడ్డి పూర్వ అధ్యక్షులు నరసిం హారెడ్డి కే నర్సింహారెడ్డి జగదీశ్వర్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - సిద్దిపేట

స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశం కోసం గత సంవత్సరం 3, 4వ తరగతి ఉత్తీర్ణత సాధించి, ప్రస్తుత విద్యా సంవత్సరం 2023 - 2024 లో 4వ, 5వ తరగతి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం కోసం సిద్దిపేట క్రీడల సాధికార సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి నాగేందర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయి ఎంపిక కొరకు మండల విద్యా అధికారులను జులై 1 నుండి 5లోపు, జిల్లా స్థాయి ఎంపికలు జులై 14 నా ఉదయం 8 గంటల నుండి సిద్దిపేట డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించబడునని తెలిపారు. 4వ తరగతి లో చేరేవారు 1-09-2014 నుండి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలని, పరుగు, ఎత్తు, బరువు, మెడిసిన్ బాల్, ఫ్లెక్సిబిలిటీ పరీక్షలు ఉంటాయన్నారు. 5వ తరగతిలో చేరే విద్యార్థులు 1-09-2013 నుండి 31-08-2014 మధ్య జన్మించి ఉండాలని, వారికి కూడా పై పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వయస్సు మరియు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల యొక్క స్టడీ సర్టిఫికేట, జనన ధృవీకరణ పత్రము తహశీల్దార్ నుండిగాని/పంచాయతి నుండి గాని, మున్సిపాలిటి నుండి కార్పొరేషన్ నుండి గాని జారి చేసింది, 10 తాజా పాస్ పోర్ట్ పరిమణ ఫోటోలు, 3వ మరియు 4వ తరగతి మార్కులు జాబిత, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము జత చేయాలని సూచించారు.

ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు చేయాలి

నవతెలంగాణ-చేర్యాల

ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు చేయాలని, రెండవ పిఆర్సి నియమించి జూలై నెల నుండి అమలుపరిచి, ఐ ఆర్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫాకు వినతి పత్రం అందజేశారు. పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డి ఆర్‌లు, ఈ కుబేర్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని, రూ.398 కింద నియామకాలు జరిపిన స్పెషల్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లలో 85 శాతం సభ్యులుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వ ఉన్నతాధికారులు సంఘంతో చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కరెడ్ల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూషణమైన రాజ మల్లయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద మల్లారెడ్డి పాల్గొన్నారు.



విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఏబీవీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు విద్యాసంస్థల బంద్ విజయవంతమయ్యింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎడమల రమణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో కనీస మౌలిక వసతులు పేక విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు అందించడం జాప్యం జరుగుతుందన్నారు. మన ఊరు మనబడి పథకాన్ని పాఠశాలలలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రయివేట్ పాఠశాలలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. నాణ్యమైన విద్య అందించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిరాజ్, పవన్‌సాయి, అజయ్‌గౌడ్, సాయిప్రణయ్, అనిల్ పాల్గొన్నారు.



రూ.40 లక్షలు అవినీతిపై చర్యలేవి?



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)లో రూ.40 లక్షల అవినీతి జరిగి రెండేళ్ల గడుస్తున్నా ఇంతవరకు బాధ్యులపై చర్యలు లేవని, దీంట్లో ఎమ్మెల్యే, ఎంపీలు కూడా వాటాదారులేనని డిసిసి జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ ఆరోపించారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. దుబ్బాక పీఏసిఎస్ లో ఇంత పెద్ద ఎత్తున అవినీతి కుంభకోణం జరిగినా కూడా అధికారులు ఇంతవరకు చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.పీఏసిఎస్ పాలకవర్గ సభ్యులందరూ ఈ అవినీతిలో భాగస్వాములేనన్నారు. ఎరువుల ద్వారా వచ్చిన కమిషన్లు,రైతులు చెల్లించిన రుణాలను పాలకవర్గ సభ్యులు కాజేశారని ఆరోపించారు. త్వరలోనే పూర్తి వివరాలతో ఈ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను బయటపెడతామన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, బొంగరం బాల్ రెడ్డి, బాల్ నర్సింలు, పర్శరాములు, సిద్ధిరాములు,కిషోర్, మహేష్ ఉన్నారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల అందజేత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ దేశంలో ఎక్కలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నదన్నారు. మహిళలలో రక్తహీనత, పోషకారా లోపాలను తగ్గించేందుకు కేసీఆర్ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.17 మంది గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ రమేష్ రెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ కొంకటనలినీ దేవి, గర్భిణీ స్త్రీలు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన పిల్లి వెంకటయ్య ఫోన్ ఇటీవల పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్‌ను వివరాలను తీసుకొని సోమవారం ఎస్సై నరేందర్‌రెడ్డి బాధితుడికి అప్పగించారు. ఈ నెల 5వ తేదిన పోయినటువంటి ఫోన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఈఐఆర్ యాప్‌తో పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించినట్లు తెలిపారు. ఈ యాప్‌లో పొందుపరిచిన వివరాలతో బాధితుడికి ఫోన్ అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ యాప్‌తో ఫోన్ వివరాలను వెంటనే తెలుసుకునే అవకాశం ఉందని, సంబంధిత బాధితులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి



నవతెలంగాణ - సిద్దిపేట

సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సంఘం సిద్దిపేట జిల్లా శాఖ పక్షాన సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల సాధన కోసం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేశారు. కార్యక్రమములో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజిరెడ్డి, యస్ .బాలయ్య, కె.రాములు, ఎ.రాజయ్య, యస్.కృష్ణారెడ్డి, పి.రాజిరెడ్డి, జి.మహంకాళి, ఎల్లారెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతకం ఫోర్జరీపై కేసు నమోదు

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన తాటిపాముల కిషన్ ఇటీవల పంచాయతీ కార్యదర్శి నిహారిక సంతకాన్ని ఫోర్జరీ చేయడంపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన తాటిపాముల కిషన్ తండ్రి దేవరాజు పేరు మీదు గల ఇంటిని తన తల్లి తాటిపాముల వసంత పేరు మీదకు మార్పిడి చేసేందుకు సంబంధిత పత్రాలపై కార్యదర్శి సంతకాన్ని, ముద్రలను కిషన్ ఫోర్జరీ చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి నిహారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

రైతుబంధు పంపిణీపై హర్షం

నవతెలంగాణ - దౌల్తాబాద్



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖరరావు అన్నదాతలకు రైతుబంధు పేరుతో ఎకరానికి రూ.5 వేల చొప్పున పంట పెట్టుబడి ఆర్థిక సాయం కింద 70 లక్షల మంది అన్నదాతలకు రూ.7.720 కోట్లు అందజేయడం సంతోషకరమని దౌల్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉమ్మడి నరసింహారెడ్డి అన్నారు. విద్య, ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.